వైభవంగా నృసింహుడి నిత్య కల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి,అక్టోబర్ 14 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి నిత్యకల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి మండపంలో కల్యాణోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటా

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 14 : ఉపాధ్యాయులు, విద్యారంగం, సామాజిక సమస్యల ప్రస్తావన, పరిష్కారంలో ముందుంటానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో పాఠశాలలో అవసరమైన మౌలిక సాధుపాయాలపై ప్రశ్నించడం మూలంగానే పారిశుధ్య కార్మికుల నిమామకం చేపట్టారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు పోతానని తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, యాకయ్య, వెంకటయ్య, దామోదర్, నాగేశ్వర్‌రావు, రమేశ్, శ్రీను, అనంద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు సర్వీస్ సెంటర్ ప్రారంభం

సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న తీకుళ్ల సాయిరెడ్డి తదితరులు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 15 : వచ్చే మార్చిలో జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆపస్, టీపీయూఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి అన్నారు. సూర్యాపేటలోని వాణి జ్యభవన్ వద్ద సాయికృష్ణ నెట్ సెంటర్‌లో సోమవారం సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సర్వీస్ సెంటర్‌లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు ఉచితంగా సేవలు పొందవచ్చన్నారు. దరఖాస్తు ఫారం 19, సర్వీస్ సర్టిఫికెట్‌పై ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ సంతకం చేసిన కాపీ, ఓటరు ఐడీ, ఆధార్‌కార్డు, పాస్ ఫొటో తీసుకొచ్చి సర్వీస్ సెంటర్‌లో ఇస్తే వెంటనే నమోదు చేస్తారని తెలిపారు. 2019లో ఉన్న ఓటరు జాబితా పూర్తిగా రద్దయినందున, ప్రతి ఒక్కరూ మళ్లీ నమోదు చేసుకోవాలని చెప్పారు. నమోదుకు నవంబర్ 6వరకు గడువు ఉన్నా, వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్మూర్తి, వారణాసి నర్సింహమూర్తి, కాసర్ల వెంకటరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, వేణు, కొత్తపల్లి నవీన్‌రెడ్డి, భగవాన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వాగ్ధానాలను నిలబెట్టుకోవాలి

- తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు

నడిగూడెం, అక్టోబరు 14 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని, రైతు రుణమాఫీపై సీఎం, మంత్రులు రోజుకో మాట మాట్లాడుతూ ప్రజలను అయోమయంలో పడేస్తున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు అన్నారు. నడిగూడెంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి సమర్థుడిగా పేరు తెచ్చుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు నేడు సీఎం రేవంత్‌రెడ్డి స్వార్థ మోసపూరిత రాజకీయాల బురదను అంటించుకుంటున్నారని, రైతుల అభిమానానికి దూరం అవుతున్నారని తెలిపారు. సోనియా పుట్టిన రోజున రుణమాఫీ చేస్తామని వాగ్ధానం చేసి సంవత్సరం పూర్తయినా చేయలేదని, వచ్చే ఏడాది సోనియా పుట్టిన రోజున చేస్తామని చెప్పడం ప్రభుత్వం దివాళా కోరుతనానికి నిదర్శనమని చెప్పారు.

రసాభాసగా ఎర్రవరం సహకార సంఘం సర్వసభ్య సమావేశం

- చైర్మన్ అవినీతిని నీలదీసిన రైతులు

కోదాడ రూరల్, అక్టోబర్14 : మండల పరిధి ఎర్రవరం సహకార సంఘం సర్వ సభ్య సమావేశం సోమవారం రసాభాసగా మారింది. దాంతో మధ్యలోనే సమావేశాన్ని వాయిదా వేశారు. గ్రామంలో చైర్మన్ నలజాల శ్రీనివాస్‌రావు అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి హజరైన రైతులు చైర్మన్ అవినీతిపై నిలదీశారు. సంఘ సభ్యుల అనుమతి లేకుండా సీఈఓను బెదిరించి నాలుగు లక్షల రూపాయలు వాడుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం గౌడౌన్ నిర్మాణంలో అవినీతికి పాల్పడ్డారని, నాసిరకంగా నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అవినీతికి పాల్పడిన చైర్మన్‌ను తొలగించాలని సంఘ సభ్యులకు విన్నవించారు. ఇదే విషయాన్ని డీసీఓకు తెలియజేయాలని సభ్యులు కోరి సమావేశాన్ని వాయిదా వేశారు. చైర్మన్ సంఘం వస్తువులు కొనుగోలులో అవినీతికి పాల్పడిన విషయాన్ని గత సీఈఓ, డీసీఓకు విన్నవించామని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అవినీతికి పాల్పడిన చైర్మన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఒకరిపై ఒకరు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈవిషయంపై గ్రామస్తుల సమాచారం మేరకు రూరల్ పోలీసులు పీఏసీఎస్ కార్యాలయానికి చేరుకుని సర్ది చెప్పి రైతులను పంపించారు.

వాసవి, వనితా క్లబ్ గరవ్నర్‌గా విజయలక్ష్మి

నేరేడుచర్ల, అక్టోబర్ 14 : వాసవి, వనితా క్లబ్ గవర్నర్‌గా 2025 సంవత్సరానికి నేరేడుచర్ల పట్టణానికి చెందిన రాచకొండ విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, మాజీ గవర్నర్ వంగవీటి గురుమూర్తి అధ్యక్షతన మట్టపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికైనట్లు సోమవారం ఆమె తెలిపారు. జిల్లాలో వాసవి, వనితా క్లబ్‌లకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు తీసుకొచ్చేందుకు పని చేస్తానని చెప్పారు. గవర్నర్‌గా ఆమె ఎంపిక కావడంపై స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవి, వనితా క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL : 2022 - TS04UE 2282, 2). APE AUTO DX BS VI; MODEL:2022 - TS04UD 9068, 3). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL:2023 - TS04UE 4245, 4). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL: 2023 - TS04UE 5980, 5). BAJAJ CNG 4S Fi BS VI; MODEL: 2023 - TS04UE 4778, 6). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL: 2023 - TS04UE 3925, 7). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL :2024 - TS04T 1603.
Cell:7337351819
D.No. 797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad - 508206

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలిమెట్ల : 9182777638

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న రామాపురం గ్రామానికి చెందిన రంగంశెట్టి గణేశ్

సూర్యాపేట, అక్టోబర్ 14 : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో ఒక దొడ్డు రకం, ఒక సన్న రకం కొనుగోలు కేంద్రం చొప్పున ప్రారంభించాలన్నారు. 15 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాలు ప్రాంభించాలని చెప్పారు. జిల్లాలో పత్తి కొనుగోలు కోసం 7 మిల్లుల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. తేమ శాతం చూసే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్ వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు చేయడానికి జీఓ విడుదల చేసిందని, గ్రామాలు, మున్సిపాల్టీల్లో త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు కింద నియోజక వర్గానికి ఒక గ్రామం, ఒక వార్డులో సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. సర్వే వివరాలను పూర్తిగా అన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణిలో 32 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, డీపీఓ నారాయణ, డీఎంహెచ్‌ఓ కోటాచలం పాల్గొన్నారు.

రామాపురం పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

అంగన్ వాడీ భవనాల నిర్మాణం పేరుతో పెద్ద ఎత్తున నిధులు డ్రా చేశారని, కానీ నిర్మాణాలు చేపట్టలేదని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామానికి చెందిన రంగంశెట్టి గణేశ్ ఫిర్యాదు చేశాడు. 2016-17 ఆర్థిక సంవత్సరం రామాపురం గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు రూ. 1,20,92,809 కాగా అందులో నుంచి రూ.64,38,990లతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు చూపించారని తెలిపారు. కానీ గ్రామంలో ఒక్క అంగన్‌వాడీ కేంద్రం నిర్మించలేదని, ఈ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో ఐదు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో రెండు కిరాయి చెల్లించి నడుపుతున్నారని చెప్పారు. మరో రెండు అంగన్‌వాడీలకు అప్పటికే భవనాలు ఉన్నాయని, మరొకటి గ్రామంలోని చిన్న బడిలో నడుస్తుందని తెలిపారు. నిధుల దుర్వినియోగం కలెక్టర్ వెంటనే డీఆర్‌డీఓ అప్పారావును విచారణ అధికారిగా నియమిస్తూ ఆదేశించారు. రెండు రోజుల్లో నివేదిక అందించాలని చెప్పారు.

తాసీల్దార్ జయశ్రీకి మూడు రోజుల పోలీసు కస్టడీ

- అనుమతించిన కోదాడ కోర్టు

హుజూర్‌నగర్, అక్టోబర్ 14 : ప్రభుత్వ భూములను అక్రమంగా ఇతరుల పేరుపై బదిలీ చేసి ఆ భూములపై వచ్చిన రైతుబంధు నగదును కాజేశారనే ఆరోపణలతో హుజూర్‌నగర్ గత తాసీల్దార్ జయశ్రీ అరెస్ట్ కాబడి స్థానిక సబ్ జైల్‌లో ఉన్న విషయం తెలిసిందే. హుజూర్‌నగర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షకీల్ అహ్మద్ అన్సారీ తెలిపిన వివరాల ప్రకారం తాసీల్దార్ జయశ్రీని తదుపరి విచారణ కోసం పోలీస్ కస్టడీకి అనుమతించాలని స్థానిక సీఐ చరమందరాజు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా హుజూర్‌నగర్ సివిల్ జడ్జి ఒకరోజు కస్టడీకి అనుమతించారు. తిరిగి సోమవారం సీఐ చరమందరాజు తాసీల్దార్‌ను మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరగా, హుజూర్‌నగర్ న్యాయమూర్తి సెలవులో ఉన్నందున కోదాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం జయశ్రీని మూడు రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా జయశ్రీకి బెయిల్ మంజూరు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాసీల్దార్ జయశ్రీ తో పాటు ధరణి ఆపరేటర్ జగదీశ్‌ను మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు.

17న సీఎం కప్ టార్చ్ రిలే

సూర్యాపేట, అక్టోబర్ 14 : ఈ నెల 17న సూర్యాపేట పట్టణంలో నిర్వహించే చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ రిలేకు పెద్దఎత్తున స్వాగతం పలకాలని జిల్లా యువజన, క్రీడల అధికారి జి. రాంచందర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కప్-2024లో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలో ఈ టార్చ్ రిలే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 17న మధ్యాహ్నం 12 గంటలకు సూర్యాపేట ఎన్వీ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా మీదుగా కొత్తబస్టాండ్ వరకు ఈ టార్చ్ రిలే ఉంటుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి సూర్యాపేట జిల్లాకు టార్చ్ రిలే ప్రవేశిస్తుందని, జిల్లాలోని క్రీడాకారులు, పీఈటీలు, యువకులు కార్యక్రమంలో పాల్గొన్నాలన్నారు.

అనుమతులు లేని డీజే వాహనం సీజ్

గరిడేపల్లి, అక్టోబర్ 14 : అనుమతులు లేని డీజే వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చలికంటి నరేశ్ తెలిపారు. మండలంలోని కీతవారిగూడెంలో అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తూ, ప్రజలకు అధిక శబ్దంతో ఇబ్బంది కలిగిస్తున్నందున లచ్యతండా గ్రామానికి చెందిన డీజే నిర్వాహకుడు వాంకుడోతు శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

బేతవోలులో పది మందిపై అట్రాసిటీ కేసు

చిలుకూరు, అక్టోబరు 14 : దసరా పండుగ రోజు బేతవోలు గ్రామంలో జరిగిన ఘర్షణలో పలువురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు ఎస్ఐ రాంబాబుగౌడ్ తెలిపారు. ఇరువర్గాల ఘర్షణతో గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వరకు మార్ భార్య రాణి ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన వట్టికూటి నాగయ్య, వట్టికూటి ధనమూర్తి, వట్టికూటి సతీశ్, సాయిలీ నవీన్, ముస్కుల వీరారెడ్డి, కేశగాని నాగేంద్ర, బెల్లంకొండ కన్నయ్య, శ్రీలం సైదులు, వండ్రాణపు రామకృష్ణ, వట్టికూటి అంజిబాబుపై అట్రాసిటి కేసు నమోదైనట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దసరా పండుగ రోజున జరిగిన ఘర్షణలో హత్యాయత్నం కేసు నమోదైన వారిని కోర్టులో రిమాండ్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసుపై తదుపరి చర్యలు కోదాడ డీఎస్పీ ఆదేశాల మేరకు తీసుకోనున్నట్లు తెలిపారు.

చిరస్మరణీయుడు కామ్రేడ్ తాళ్లూరి భద్రయ్య

చిలుకూరు, అక్టోబరు 14 : ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్న కామ్రేడ్ తాళ్లూరి భద్రయ్య చిరస్మరణీయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బేతవోలు గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్, స్వాతంత్ర్య సమరయోధుడు తాళ్లూరి భద్రయ్య వర్ధంతి సభలో మాట్లాడారు. ప్రతి కార్యకర్త భద్రయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతకు ముందు గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, తాళ్లూరి రామారావు, పారండ్ల ఉపేందర్, తాళ్లూరి వెంకటయ్య, మల్లయ్య, వినోద్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ అక్కినపల్లి జానకిరామారావు పాల్గొన్నారు.

డీఎస్సీకి ఎంపికైన వారిని సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

డీఎస్సీకి ఎంపికైన వారికి సన్మానం

చిలుకూరు, అక్టోబరు 14 : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన వారిని సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఎంపికైన అభ్యర్థులు కొండా విజయలక్ష్మి, మంత్రిప్రగడ అనూష, దుగ్గిబోయిన శ్రీలత, గుండు ఆదినారాయణ, షేక్ సైదా, మాదాసు పుష్ప, బాలెబోయిన అనూష, షేక్ అజిమున్నీ బేగం, బోటు నాగలక్ష్మి, కాసాని శైలజ, బోడ వేణు, కొండా వీరలక్ష్మి, ఉత్తపల్లి నాగరాజు, రెమిడాల సైదులు, గుండు రామారావు, రామినేని రవితేజ, నెమ్మాది సతీశ్‌తోపాటు పీజీలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రెండో ర్యాంకు సాధించిన పూల సౌమ్యను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా, మండల కార్యదర్శులు బెజవాడ వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, నాయకులు చేపూరి కొండలు, సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, పిల్లుట్ల కనకయ్య, అలసకాని వెంకటయ్య, గంగిరెడ్డి నాగిరెడ్డి, సొందుమియా పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినులకు అభినందనలు

ఎంబీబీఎస్ సీటు సాధించిన ఇద్దరు అక్కాచెల్లెళ్లను అభినందిస్తున్న మాజీ డీసీసీబీ చైర్మన్ పాండురంగారావు

కోదాడ రూరల్, అక్టోబర్14 : మండల పరిధి కాపుగల్లు గ్రామానికి చెందిన చలసాని జగన్ రెండో కుమార్తె తేజశ్విని 2024 విద్యా సంవత్సరంలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. వారి పెద్ద కుమార్తె ఉషశ్వని కూడా 2022లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలు ఎంబీబీఎస్ సీటు సాధించడంతో గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు సోమవారం ఇద్దరికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

నూతనకల్ : నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

అర్వపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

నూతనకల్, అక్టోబర్ 14 : మండల పరిధిలోని మిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యంలోని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. నాటి ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు రవీందర్, సత్యనారాయణ, పరమేశ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు డ్యాన్స్ చేశారు.

అర్వపల్లి : 2012-2013లో పదో తరగతి చదివిన అర్వపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సోమ పూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపయ్య, అబ్బయ్య, భాస్కర్, శ్రీధర్, యాదగిరి, కొమరవెల్లి, మంజుల, రమణ కుమారి, సుమతి, కవిత, అంజలి, సంతోష, సరి పాల్గొన్నారు.

హరిహర సేవా సమితి అధ్యక్షుడిగా మంత్రిప్రగడ శ్రీధర్

కోదాడటౌన్, అక్టోబరు 14 : కోదాడ హరిహర సేవా సమితి నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మంత్రి ప్రగడ శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని సర్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా శ్రీ వారణాసి రామమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎంవీఆర్ఎస్ శర్మ, కోశాధికారిగా సీహెచ్ కృష్ణమాచార్యులు, కార్యవర్గ సభ్యులుగా జి.నాగేంద్రశాస్త్రి, ఎంవీఎస్ శాస్త్రి, ద్రోణ హనుమద్రామ శాస్త్రి, ఎన్‌సీహెచ్ రాము, కోట్ర వివేక్‌ను ఎన్నుకున్నారు.

జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

మెడల్స్‌తో విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 14 : జాతీయ స్థాయి చెస్ పోటీలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు శ్రీ సాయి చెస్ అకాడమీ నిర్వాహకుడు జిల్లెపల్లి జానయ్య, కోచ్ సాయికుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లెపల్లి తనయ్, బామర్ లక్షిత్, జ్యోతుల రిషి కృష్ణ, గడ్డం జైసాకేత్‌ను వారు అభినందించారు.

చందుపట్లలో వైద్యశిబిరం

మద్దిరాల, అక్టోబర్ 14 : మండలంలోని చందుపట్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షుడు దోసపాటి గోపాల్ మాట్లాడుతూ వైద్యశిబిరంలో 86 మంది పరీక్షలు చేయించుకోగా 26 మందికి కంటి ఆపరేషన్ అవసరమని నిర్ధారించినట్లు తెలిపారు. కంటి ఆపరేషన్ ఉచితంగా చేయించడంతో పాటు అద్దాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, కార్యదర్శి బంధు కృష్ణయ్య, కోశాధికారి నాగం సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మరో నాలుగు పోలింగ్ కేంద్రాలు

- అదనపు కలెక్టర్ బీఎస్ లత

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

సూర్యాపేట, అక్టోబర్ 14 : జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా మరో నాలుగు నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ బీఎస్ లత తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 4 పోలింగ్ కేంద్రాలను పెంచామన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో ఒకటి, హుజూర్‌నగర్ నియోజక వర్గంలో 3 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని తెలిపారు. దీంతో జిల్లా వ్యాప్తగా 1201 పోలింగ్ కేంద్రాల నుంచి 1,205 కు చేరిందని చెప్పారు. తుంగతుర్తి నియోజక వర్గంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా మద్దిరాల మండలం గుట్టకాని తండాలో నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఒక పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్పు చేశామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా మేళ్లచెర్వు మండలం దుబ్బతండాలో ఒకటి, చింతలపాలెం మండలం వజినేపల్లిలో ఒకటి, గరిడేపల్లి మండలం చిన్నగారకుంట తండాలో ఒక పోలింగ్ కేంద్రం కొత్తగా ఏర్పాటు చేశారని తెలిపారు. దీంతో నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 311కు చేరిందని, మరో రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు చేశామన్నారు. సూర్యాపేట నియోజక వర్గంలో చేర్పులు, మార్పులు జరుగలేదని, కేవలం రెండు పోలింగ్ కేంద్రాల పేర్లు మార్చామని తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో కూడా మార్పులు జరుగలేదన్నారు. 2025 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓలు శ్రీనివాస్, వేణుమాధవ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో అరవింద డిగ్రీ కళాశాలను బంద్ చేసి ని